

'వేంకటేశ్వరా! ఏ పాపం చేసాననయ్యా నన్నిలా శిక్షిస్తున్నావ్?' దోసిట్లో ముఖం దాచుకుని బావురుమంది రాజ్యలక్ష్మి. ఆలోచనలు మెదడులో సుళ్లు తిరుగుతూంటే దుఃఖం ఎగిసెగిసి పడుతోంది. ఏదైతే జరగకూడదని చిన్నతనం నుండి మధుని జాగ్రత్తగా తను పెంచిందో చివరికదే జరిగింది. కొన్ని క్షణాల తర్వాత ఆమె కళ్లు మళ్లీ రెండవ మారు చేతిలో ఉన్న కాగితంలోని అక్షరాల వెంట పరుగు తీసాయి.

'అత్తయ్యా!

నమస్కారాలు, మీరు కులాసాగా ఉన్నారనుకుంటాను. మీరిక్కడికి ఎప్పుడు వస్తారు? వెళ్లి నెలరోజులైనా కాకుండానే రమ్మని వ్రాయడానికి నాకూ మనసొప్పడం లేదు. కాని అత్తయ్యా! ఈ సమయంలో మీ ఒళ్లో తలదాచుకొని తనివితీరా ఏడ్వాలనుంది. భగవంతుడు నా జీవితాన్నిలా నరకంలా ఎందుకు చేస్తున్నాడో అర్థంగావడం లేదు. మీరిక్కడున్నంత కాలం మీకీ విషయం తెలుస్తుందేమోనని భయంతో హాలాహలంలా మింగేస్తూ వచ్చాను. ఇంక నా వల్ల కాదత్తయ్యా. మీ అబ్బాయి...మీ అబ్బాయి నన్ను పిల్లల్ని బాగానే చూస్తున్నారు కాని...వాళ్లాఫీసులో కుముదిని అనే బెంగాలీ అమ్మాయితో... అబ్బ నేను వ్రాయలేనత్తయ్యా. చాలా కాలం ఎందరో ఎన్నో రకాలుగా అనుకున్నా నేను నమ్మలేదు. చివరకు నిజం బయటపడి నాకు తెలిసినా మీకు తెలిస్తే బాధపడతారని తెలియనివ్వకుండా చేసాను. కాని ఇప్పుడు నా అంతట నేనే భరించ

లేక మీకు వ్రాస్తున్నాను. మొన్నొక రోజు ఇంటికే తీసికొని వచ్చారు. నన్ను కాఫీ పెట్టమన్నారు ఎదుట పడటం యిష్టం లేక చాపల్యం చేత చాటు నుండే చూసాను. చాలా అందగత్తె ఎమ్మెస్సీ పాసై ఆయనతోపాటే పని చేస్తోందిట. కాఫీ రూప ద్వారా పంపాను. పేరడిగితే రూప చెప్పింది కాబోలు 'వ్వాటె స్వీట్ నేమ్' అనడం వినిపించింది చాలా సేపటి వరకు గట్టిగా నవ్వులూ అవీ వినిపించాయి. నేను వంట గది దాటి రాలేదు. ఈ మధ్య ఆయన ఎప్పుడోగాని ఇంటికి రావడం లేదు అత్తయ్యా! నేనేం చేయను? ఎవరితోనూ చెప్పుకోలేని బాధ. స్వర్గం లాంటి యిల్లు నరకంలా అయిపోతోంది. నాతో మామూలుగానే ఉంటున్నారు. ఇంట్లోకి అన్నీ తెస్తున్నారు కాని అవన్నీ ఎందుకు సుఖమే కూడా లేనప్పుడు? ఏమైనా అంటే ఈ మాత్రం కూడ రావడం మానేస్తారేమోనని భయం. మౌనంగా చూస్తూ ఊరుకుంటున్నా కన్నతల్లిని మరపించే మీతోనైనా చెప్పుకుంటే గుండెల్లో మంట కాస్త చల్లారుతుందేమో. వీలు చూసుకొని రండి. చి సౌ. కళ్యాణి నాకు కోడల్నిస్తుందని వ్రాసారు చాల సంతోషం. అందర్నీ అడిగినట్లు చెప్పండి.

ఇట్లు,
మీ కోడలు
అలివేలు'

ఆలోచిస్తూ కూర్చున్న రాజ్యలక్ష్మి 'అమ్మా! భోజనానికి రావూ' అన్న కళ్యాణి మాటలతో ఉలిక్కిపడి కాగితాలు మడిచేసింది.

'ఏమిటమ్మా చదువుతున్నావ్ ? వదినె ఉత్తరం వ్రాసిందా ?'

ఏడ్చి ఏడ్చి ఉబ్బిన తన ముఖాన్ని కూతుర్నించి దాచడానికోసం లేచి నిలబడి చాప చుడుతూ ఔనన్నట్లుగా తలూపింది.

'ఏం వ్రాసిందమ్మా ?'

'ఏముందీ అందర్నీ అడిగానని చెప్పమంది. తన కోడల్ని జాగ్రత్తగా చూడకపోతే నీ పని పడతానంది' బలవంతాన నవ్వు తెచ్చుకుంటూ నోటికి వచ్చినట్లనేసింది.

'షోమాకె' అంటూ పిస్సగా నవ్వి వెళ్లిపోయింది కళ్యాణి.

రెండు ముద్దలేదో తిన్నాననిపించి చాప మీద నడుం వాల్చినా రాజ్యలక్ష్మికి నిద్రాదేవి బహుదూరాన నిల్చింది. ప్రక్కకు ఒత్తిగిలి పడుకున్న తల్లి ప్రక్కనే పొట్ట మీద చేయివేసి తల్లి నానుకుని ఒదిగి చిన్నపిల్లలా పడుకుంది కల్యాణి. రాజ్యలక్ష్మి కళ్లు రెండు నిముషాలు నిద్రిస్తున్న కళ్యాణి వంకే పరీక్షగా చూసాయి. కల గంటున్నట్లున్న కళ్యాణి పెదవులు నిద్రలో నవ్వుతున్నాయి అది చూడగానే రాజ్యలక్ష్మి వీపుమీద కొరడాతో కొట్టినట్లయింది అవును...అదే పోలిక...అవే పెదవులు...మధు కళ్యాణి ఒకే రూపం. మూలం...మనస్సు ఏదో గుస గుస లాడింది ఎలా వచ్చిందీ పోలిక? ఎందుకు రాదూ? మనస్సు ధీమాగా అంది. నిద్రలో కల్యాణి పెదవులు విచ్చుకొని పలువరుస తళుక్కుమంది. ఎర్రని గులాబిరేకులమధ్య మల్లెలను పెట్టినట్లుంది. రాజ్యలక్ష్మి గాఢంగా నిట్టూర్చింది భగవంతుడువల్ల, ఎందుకిలా పోలికలలో తాత, తండ్రి, తల్లి, బిడ్డ ఇలా ఒకే మూసలో పోసినట్లుంటారు కొందరికి శారీరకంగానే కాక గుణాలుకూడా పెద్దవాళ్లవే వస్తాయి మంచివైతే ఫరవా లేదు చెడ్డవైతే...'ఈ పోలిక నా కొడుక్కు రాకూడదు రాజీ.' ప్రభాకరం కంఠం ఖంగున రాజ్యలక్ష్మి చెవుల్లో ధ్వనించింది. కలలాంటి గతంలోకి జారిపోయింది రాజ్యలక్ష్మి మనస్సు.

.....................

బి ఎ. పాసైన కొద్ది రోజుల్లోనే కుమారి రాజ్యలక్ష్మి అగ్ని సాక్షిగా శ్రీమతి ప్రభాకరం అయిపోయింది. డబ్బుకేమాత్రం లోటులేని కుటుంబంలోకి రావటమేకాదు, అత్తా ఆడబిడ్డల పోరుకూడ రాజ్యలక్ష్మికి లేదు ప్రభాకరం ఒంటరివాడని, లక్షల ఆస్తి కధిపతియని, మీదు మిక్కిలి బుద్ధిమంతుడు, ఆఫీసర్ రాంక్‌లో ఉన్నవాడని రాజ్యలక్ష్మి తలిదండ్రులు తమ కుమార్తెను మహా సంతోషంగా సమర్పించారు చదువు, సంస్కారం, వినయం మూర్తీభవించిన సుగుణాలఖని రాజ్యలక్ష్మి. ఆమెను పువ్వులలోనే పెట్టి పూజించాడు ప్రభాకరం. వారి దాంపత్యం కన్నులపండుగగా ఉండేది. షాపులో క్రొత్తరకం చీర వచ్చిందంటే ఎంతఖరీదుదైనా సాయంకాలాలకల్లా రాజ్యలక్ష్మి ఒడిలో ఉండేది. నాలుగు సంవత్సరాల దాంపత్య జీవితంలో రాజ్యలక్ష్మి అనుభవించనిదిలేదు. ఆ రోజుల్లోనే ఒకనాటి సాయంకాలం...తనవంటి అదృష్టవంతురాలు ప్రపంచంలోనే ఉండదని ఊహిస్తూ ముస్తాబై భర్త కోసం ఎదురు చూస్తూ నిలబడ్డ రాజ్యలక్ష్మికి ప్రభాకరం, ఇంకొక అమ్మాయి కలిసిరావడం కనిపించింది. ఆమెను సాదరంగా ఆహ్వానించి కూర్చుండజేసింది ఎవరో తెలియకపోయినా

'ఈమె మా ఆఫీసులో పనిచేస్తున్నారు రాజీ. నీలిమ బి కామ్.'

'నా మిసెస్ రాజ్యలక్ష్మి బి ఎ'

పరస్పరం పరిచయంచేసాడు ప్రభాకరం.

నీలిమ పేరెంత అందంగా ఉందో మనిషి అంతకుమించి సౌందర్యవతి నాతికేళ్లుంటాయి. పచ్చగా పొడుగ్గా హుందాగా ఉంది విశాలమైన కళ్లు. చక్కని ముక్కు, చాల అందమైన యువతి అనిపించింది రాజ్యలక్ష్మికి చూడగానే. కాని ఆమె కనుబొయిలో కన్పించే గర్వరేఖలు మటుకు హేయమనిపించింది. పాతికేళ్లు వచ్చినా ఇంతటి సౌందర్యవతికి పెళ్లికాకపోడానికి కారణం ఏమిటో అర్థంకాలేదు. కొద్దిసేపు ఏదో మాట్లాడి ప్రింకు కలపడానికి లోనికి వచ్చేసింది.

'ఏమిటి మీ మిసెస్ గ్రాడ్యుయేట్ అన్నారు ఫక్తు కంట్రీసైడ్‌లా ఉంది' రాజ్యలక్ష్మికి ఫక్కుమన్న నీలిమ నవ్వు తరంగాలుగావచ్చి చెవుల్లోంచి దూసుకుపోయింది. ప్రభాకరం ఏదో అనడానికి తడబడి ఏమీ అనలేక తానూ నవ్వేసాడు. డ్రింకు కలుపుతున్న రాజ్యలక్ష్మి చేతులు వణికాయి అవమానంతో ముఖం కందిపోయింది. తన ఆఫీసర్ భార్యను, ఆఫీసర్ ఎదుటే విమర్శించడానికెంత ధైర్యం? పరాయి వ్యక్తిని ఏకవచనంలో సంబోధించే ఆమె సంస్కారం ఏపాటిదై ఉంటుందో క్షణంలో గ్రహించింది. అయినా ఏమీ ఎరగనట్లే డ్రింకు తీసికొని వెళ్లి ఇద్దరికీ ఇచ్చి, కావాలని రాజ్యలక్ష్మి వెళ్లి ప్రభాకరం ప్రక్కనే సోఫాలో కూర్చుంది. నీలిమ కళ్లల్లో మెరిసి మాయమైన తమాషా రేఖలు రాజ్యలక్ష్మి ఎదలోంచి దూసుకు

పోయాయి. క్షణం రెప్పవాల్చకుండా రాజ్యలక్ష్మిని పరీక్షగా చూసింది నీలిమ. చామన చాయరంగు, ఎత్తుకు తగ్గ లావు, ఎంతటి భావాలనైనా తనలోదాచి, ఒక్క చూపులోనే ఎదుటివాళ్ల మనస్సు నంచనావేయగల అందమైన నయనాలు, గంభీరమైన వదనం, మోకాళ్లు దాటి వ్రేలాడే వాల్జడలో తెల్లటి మల్లెలు, ధర్మవరం నీలం పట్టుచీరె, నడిచేటపుడు ఘల్లుఘల్లుమనే మట్టెలు...తనలో లేనిదేదో రాజ్యలక్ష్మిలో స్పష్టంగా ఉందనిపించింది నీలిమకు. క్షణంలో తలప్రక్కకు త్రిప్పేసింది.

'అరే డ్రింక్ నీకేది రాజీ?' ప్రభాకరం అడిగాడు.

'సాయంత్రంలో ఏమీ తీసికోను. మీరు త్రాగండి. నీలిమను ఓరగాచూస్తూ అంది. కొద్దిసేపట్లోనే ప్రభాకరం, నీలిమ అక్కడ ఇంకో వ్యక్తి ఉన్నదనే సంగతిమరచి తమ కబుర్లలో మునిగిపోయారు. మాటిమాటికీ నవ్వేటపుడు తమాషాగా వంకర్లు తిరిగే నీలిమ పెదవులు ఆడవాళ్లని సహితం విపరీతంగా ఆకర్షిస్తాయని మొదటిసారిగా గ్రహించింది రాజ్యలక్ష్మి. ఎలాంటివాళ్లనైనా నీలిమ నవ్వు సమ్మోహితుల్ని చేస్తుందనడంలో వింతలేదనిపించింది. వాళ్ల కబుర్లు కొన్ని విని కొన్ని వినక చాలాసేపు ఓర్చుకుంది రాజ్యలక్ష్మి. ఇక చివరికి భరించలేక గభాల్నలేచి నిలబడింది.

# ఏటిలోని కెరటాలు


అపుడు పరిసరాలు గుర్తించిన నీలిమ వాచ్ చూసుకుంటూ 'బాస్ రే చాలా టైమైంది. ఇంక వెళ్తానండీ' అంటూ లేచింది.

'వెళ్ళొస్తానండి' కంటి చివరంతో రాజ్యలక్ష్మిని చూసి ముందుకు కదిలింది.

'కొద్ది దూరం దిగబెట్టి యిపుడేవస్తాను రాజీ, తలుపులు దగ్గరగా వేసుకో' అంటూ నీలిమననుసరించాడు ప్రభాకరం. ఆఫీసర్ దగ్గరే ఇంత పొగరుగా ప్రవర్తిస్తోందే వీళ్లిద్దరి పరిచయం ఎలాంటిదా? అనే మీమాంసలో పడింది రాజ్యలక్ష్మి. ఎందుకో ఆమెకిది అశుభసూచకంలా కనబడింది. దీనికి పర్యవసానం ఎలా ఉంటుంది. అలాగే ఆలోచిస్తూ కూర్చుండిపోయింది. ఇపుడే వస్తానన్న ప్రభాకరం వచ్చాడు గంటన్నరకి.

'భోజనానికి లేవండి' అంది రాజ్యలక్ష్మి. అతడినోట్లో కిళ్లీ చూసికూడ ఏమీ ఎరగనట్లే పిల్చింది. ఆమె ఊహించినట్లే వచ్చింది సమాధానం.

'సో సారీ రాజీ! నీలిమ బలవంతం చేస్తే హోటల్లో తినేసాను' టై ముడి విప్పి సోఫాలోకి గిరాటువేస్తూ నెమ్మదిగా అన్నాడు. రాజ్యలక్ష్మినుండి ఏమీ విసురు రాకపోవడంతో క్రిగంట చూసాడు ప్రభాకరం. రాజ్యలక్ష్మి ఎటో చూస్తోంది.




ఆమె ముక్కునున్న రవ్వ తళుక్కుమంది. ప్రభాకరం మాటాడకుండా లోనికి నడిచాడు. రాత్రిమాత్రం పడుకోబోతూ 'నీకు కాలక్షేపంగా ఉంటుందని అపుడపుడు నీలిమను నేనే మనింటికి రమ్మన్నాను రాజీ' అన్నాడు. రాజ్యలక్ష్మి జవాబు చెప్పలేదు.

కాని మళ్లీ ఏనాడూ నీలిమ ఆయింటి గడప త్రొక్కలేదు. ముఖ్యంగా కాలం జరగడంతోపాటు ప్రభాకరంమాత్రం నీలిమ స్వంతం అయిపోయాడు. రాజ్యలక్ష్మికి కంటిలో నీరు కంటిలోనే యింకిపోయింది. తర్వాత తర్వాత తెల్సింది నీలిమ బ్రాహ్మణుల అమ్మాయని, పేదరికంవల్ల పెళ్లికాలేదని, ఉద్యోగం చూసుకుని తన త్రోవన ... తాను వచ్చేసిందని అపుడు ప్రభాకరాన్ని పట్టిందని. నీలిమ ప్రభాకరం రిజిష్టర్ మారేజ్ చేసుకున్నారని విన్నరోజు రాజ్యలక్ష్మి గుండెలవిసిపోయేలా ఏడ్చింది. ఎన్నో చేయాలనుకుంది కాని ఏమీ చేయలేకపోయింది. కొందరు హితైషులువచ్చి కేసు పెట్టమన్నారు. ఫలితం ప్రభాకరం జైలుకి వెళ్తాడు. తనకూ అతనికీమధ్య బంధాలు పూర్తిగా తెగిపోతాయి. వివాహం పవిత్రం. ఎన్ని కష్టాలువచ్చినా ఆలుమగల మధ్య బంధం తెగదని ఆమె అభిప్రాయం. ఎన్ని జరిగినా ప్రభాకరానికి రాజ్యలక్ష్మి అంటే అమితమైన గౌరవం. మామూలుగానే మాట్లాడేవాడు. నీలిమను పెళ్లిచేసికొన్న రోజున యింటికివస్తే తెగించి నిలేసి అడిగింది రాజ్యలక్ష్మి. దానికి ప్రభాకరం చెప్పిన సమాధానం 'నాచేతిలో ఏంలేదు రాజీ. జరగాలని రాసిపెట్టి ఉంది. జరిగిపోయింది. నన్నుమాస్తే నీకు కోపంవస్తే ఇక నీ ఎదుట పడను అంతా విధి లిఖితం.' రాజ్యలక్ష్మికి నవ్వాలో ఏడవాలో అర్థంకాలేదు. రోజుకోసారి వచ్చి ముఖం చూపించేవాడు. ఇంట్లో కావల్సినవన్నీ తెచ్చేవాడు. మిగతా రోజంతా నీలిమే అతని ప్రపంచం! అప్పట్లో రాజ్యలక్ష్మి ప్రతిరాత్రి నిద్ర లేకుండానే గడిపింది.

తర్వాత మూడు సంవత్సరాలకు నీలిమ చనిపోయింది. ప్రభాకరం మళ్లీ రాజ్యలక్ష్మిని చేరాడు. అప్పుడే ఆ ఊరి నుండి మకాం ఎత్తేసారు. పసిపాపలైన మధు కళ్యాణిలతో ఇల్లు మళ్లీ కళకళలాడింది. కాని సంతోషం ఎక్కువ కాలం నిలవ

కుండానే ప్రభాకరం కన్ను మూసాడు. చని పోతూ భర్త చెప్పిన మాటలు రాజ్యలక్ష్మి హృదయంలో చెరగని ముద్రలు వేసాయి.

'రాజీ! నీకెంతో అన్యాయం చేసాను. కాని ఈ గుణం ... అంటే కట్టుకున్న భార్య ఉండగా మరొక స్త్రీని చేరదీయడం అదేమిటో మా వంశంలో తరతరాలుగా వస్తోంది. మా తాతలనాటి నుండి ఈ గుణం అందరికీ ఉండేదట, అది గుర్తుండే నేను చాలా భయపడ్డాను వివాహానికి మొదట్లో, యిష్టపడక పోయినా నిన్ను చూసిన తర్వాత నీలాంటి పవిత్రమూర్తి ఛాయలో నేను పునీతుణ్ణావు తానని నిన్ను వివాహం చేసుకున్నాను కాని పిల్లలకు తల్లిదండ్రుల పోలికలు శారీరకంగానే గాక మానసికంగా కూడా వస్తాయంటారు. అది అక్షరాల నిజమైంది నా విషయంలో. మా వంశంలో డబ్బుతోపాటు యిది కూడ వారసత్వంగా వచ్చింది. అందుకే నీ కన్యాయం చేసి ఇంత త్వరలో పోతున్నా.'

'మీతోపాటు నేనూ వస్తాను' అంటూ భోరుమంది రాజ్యలక్ష్మి. ప్రభాకరం నిరాశగా నవ్వి. పసివాళ్ళైన మధు, కల్యాణి చేతులు రాజ్యలక్ష్మి చేతిలో పెడుతూ, 'రాజీ! వీళ్ళ కోసమైనా నీవు బ్రతకక్క తప్పదు. పసివాళ్ళు నువ్వే లేకపోతే అనాథలైపోతారు నువ్వు నాకోసం ఎంతో త్యాగం చేసావ్. ఇది కూడా చేస్తానని మాటివ్వు రాజీ. నా కొడుకైనా నీ పెంపకంలో మధుకీగుణాలు రావని నా విశ్వాసం. గుణం వంశ పారంపర్యమైనా పెంపకాన్ని బట్టికూడా ఉంటుంది. చిన్నప్పుడు అందర్నీ పోగొట్టుకోవడం వల్లే నేనిలా తయారయ్యానేమో? ఈ గుణం నా తోనే అంతరించి పోవాలి రాజీ! మధుకి గుణం రాకుండా చూచే బాధ్యత నీది. నీ కోడలు నీలా భర్త ప్రేమకు దూరం కాకూడదు రాజీ. ఏనాటికి దూరం కాకూడదు' అంటూనే అంతిమ శ్వాస వదిలాడు. ఆనాటినుండే మధు కళ్యాణులను ఎంతో క్రమశిక్షణతో పెంచి, కంటికి రెప్పలా కాపాడుతూ వచ్చింది. తల్లి ఎంత క్రమశిక్షణలో ఉంచినా, తల్లంటే ఆరోప్రాణంగా ఉండే వారు పిల్లలిద్దరు. ఆమె కంట నీరు చూస్తే తల్లడిల్లిపోయే వారిద్దరూ. వాళ్ళను చూసుకుంటూ రాజ్యలక్ష్మి

# శ్రీ వాణీ సాహిత్య క్రాస్‌వర్డ్ పజిల్ నెం. 22

**Licensed by the District Collector Warangal. L. No.1 Dt. 8—10—67**

(ఈ పజిల్ తాలూకు కీ సొల్యూషన్ జిల్లా కలెక్టర్‌గారి కార్యాలయములో సీలు చేయబడినది)

నిర్ణయిత్రుపు : కవాల్ చంద్రిక


## రూ. 1000 లు

### గెలుపొందండి !

మొదటి బహుమతి రు. **500** రైట్ ఆన్సర్

రెండవ బహుమతి రు. **300** ఒక తప్పు ఆన్సర్

3వ బహుమతి రు. **200** రెండు తప్పుల ఆన్సర్



**ముగింపు తేది 7—4—1969**

### నెం. 22 ఆధారములు

**అడ్డము :** 1. సంస్కృత భారతమును తొలిదొల్తగా తెనుగుభాషలోనికి అనువదించి చిరకీర్తి నార్జించిన కవిత్రయములో నితడగ్రగణ్యుడు. 3. మౌనము వహిస్తే సరి యిది లేకుండా పోతుందట. (వివాదము, సంవాదము) 6. సాధారణంగా రాజప్రాసాదాల చుట్టూ దీన్ని యెత్తుగా నిర్మిస్తారు 7. దీన్ని వేటాడుటలో అర్జునుడు శివునితో పోటీపడి పాశుపతాస్త్రాన్ని పొందెనట. (కుందాంము, భూదారము) 10 మిక్కిలి శ్రమ చేసేవారికిది కలుగుతుంది. 11. ఒ తారాకుళ్ళాయి దీని కెందులకన్నాడో కవి. (అగరము, వనచరము) 16 దీనిలో ఎగసేల కాలు కదగసేల 18 ఇది చేసేవారిని యెవ్వరూ నమ్మరు. 19 చెవియొక్క అడుగుభాగము 21. ధర్మమీమాంసలోని ప్రవహదార్థము (దారదము, పారదము. 22 సాధారణంగా యిట్టివానిని సేనానాయకునిగా నియమిస్తారు. (దమడు, దట్టుడు)

నిలువు. 1. దైవసమానులైన గురువుల కిది చేయుటకు లజ్జించే శిష్యులు లేకపోలేదు. (నమస్య నమస్సు.) 2. ఈతని సుభాషితములు సకలజనాచరణ యోగ్యములగుచు విద్యార్థులకు ఉత్సాహ క్రమశిక్షణ గరపునవిగా నున్నవి 4. న్యాయాధిపతులు విమర్శకై నియమించే దినము 5. మానవుల కిది సగము బలము నిచ్చునట 8 దీని గోమరం సంచిన వారికి పరస్వర్గము లభించునంటారు. 9 ముఖానికిది ఒక నిధమైన అందన్ని చేకూరుస్తుంది. (మీసము, హాసము) 12 యీ తేను వడ్డ రంగో నముద్రముల్లా పుంటుంది (గాలి, నలినిని) 13 దీన్ని పొందే గారి ఎదుడ క్రమ ఉద్ద మగువని కొందరి నిర్వాసం. (వినయ, వినయము) 14 మిక్కిలి ప్రసిద్ధి చెందినది (విఖ్యాతము, విశ్రుతము) 15 మార్గము. 17. పూర్వము బొబ్బిలి మోనకొని పోరులో దీన్ని ప్రయోగించే వారట పాపురము, పాత్రరము.) 20 సమూహము. (గండు, పిండు

## కూపను ఒక్కింటికి ఒక్క రూపాయి మాత్రమే

**ముఖ్య నిబంధనలు:-** 1. కూపనులు తుడుపులు, కొట్టివేతలు లేకుండా చదరము గళ్ళరూపములో గీసి సిరాతో వ్రాసి పంపవచ్చును. కాని లిస్టు రూపములో వ్రాయబడిన కూపనులు చెల్లనేరవు 2. ప్రవేశ రుసుము ప్రతికూపనుకు ఒక్క రూపాయి చొప్పున నగదు లేక మనియార్డరో క్రాస్‌చేయని పోస్టల్ ఆర్డర్ ద్వారా పంపాలి. M. O. రసీదు జతచేయబడని మరియు ముగింపు తేదీలోపుగా మాకు చేరని కూపనులు పోటీలో చేర్చబడవు. కూపనులు, మనియార్డర్లు ఈ దిగువ ఎడ్రసుకు మాత్రమే పంపాలి. 3. కొన్ని ముఖ్యమైన ఆధారముల కెదురుగా నిఘంటువునుండి యూహింపదగిన పదము లీయబడినవి. పోటీదారలు వాటినుండి సులభముగా జవాబులు సెన్నుకొనవచ్చును అటెన్నుకొనబడిన ప్రతి మాటయు కీ సొల్యూషనులోని మాటకు సరిపోనిచో అది తప్పుగా ఎంచబడును. 4 విజేతల లిస్టు, అచ్చుకూపనులు వలయువారు 30 పైసల పోస్టేజి పంపి తెప్పించుకొనవచ్చును. మరియు ఇండియా తప్ప యితర దేశములోనివారు ఈ పోటీలో పాల్గొనరాదు. తక్కిన నిబంధనలు యథాతథములు.

Address —The Manager, **Sri Vani Sahitya Puzzles**, Warangal-2. (A.P.)

### శ్రీ వాణీ సాహిత్య పజిల్ నెం. *20* కి సొల్యూషన్

**అడ్డము:—** 1. శ్రీధరుడు 3. నిదేశము 6. ప్రౌఢి 7. విముక్తి 8. క్రముకము 10 ఛక 11. భము 12. కర్త 13. పరీక్ష 14. దీము 15 ముష్టి 16. నిసి 17. గడ్డ 18. పునాది 20. దీవెన 21. గీర్పతి.

**నిలువు:—** 1. శ్రీలుడు 2. రుధిరము 3 నిరూఢి 4. శలకము 5 జ్ఞానము 7. విరహము 9. కటాక్షము 11. భర్త 12. కడాని 13 పన్నగము 18 పుబ్బ 19. క్షాంతి.

ఉత్తరాలు రాసేవారికి మనవి. ఉత్తరాలు వీలయినంత చిన్నవిగా ఉండాలి! కాగితానికి ఒకవయిపునవే రాసి ఉండాలి. రాసినవారి పేరు, చిరునామా తెలుగు అక్షరాలలోనే రాయాలి వీలయినంత వరకూ ఇంగ్లీషు, ఇతర భాషల అక్షరాలు ఉండరాదని లేఖకులకి మనవి చేసుకుంటున్నాము. (సం)


ఉచితం! ఉచితం!! ఉచితం!!!



శ్రీ లక్ష్మి ... కర్నాటక బెంగుళూరు ఆర్ట్ సిల్కు చీరలు సరికొత్త చీరలు ఆకర్షణీయమైన రంగులలో నమూనాలలో వున్నాయి వచ్చినవి. వెల ... డిలక్స్ 1 చీర రు 13—90, 2 చీరలు రు 26—60, 3 చీరలు రు 38—10, 4 చీరలు రు 47—50 ... ఆర్డరుకు ... ఉచితము ...

FASHMIR SALES (WAPI)
Kolhapur Road, Delhi—7

వాయిదాల పద్ధతిపై ట్రాన్సిస్టర్



ప్రపంచ ఖ్యాతి పొందిన "నేషనల్ డీలక్స్" ... బ్యాండు ... వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్ ను నెలసరి వాయిదాలపై రు. 10/- వంతున చెల్లించి పొందండి ప్రతి ... వివరాలకు ... వ్రాయుడు

Music&Sound(A.S.V.P.W M-10)
P. B. 1576, Delhi 6

చేతి గడియారం
రు 6/—లకు మాత్రమే



5 జ్యూయల్స్ గల చేతి గడియారం, 5 యేండ్ల గ్యారంటీతో రు.6/—లకే ... పోస్టేజి రు 1.45 అదనం. ... వ్యాపారాభివృద్ధికై ... 

SWISS WATCH TRADING Co.
P B. 87 (APT) Jullundur City

# ఏటిలోని కెరటాలు

గరళంలాంటి గతాన్ని కొద్ది రోజుల్లోనే విస్మరించేసింది. ఆ పిల్లల్ని చూసి మెచ్చుకోనివాళ్ళుండేవారుకారు ముత్యాల వంటి అలాంటి బిడ్డల్ని కన్నందుకు రాజ్యలక్ష్మి ఎంతో ధన్యురాలని పొగడేవారు మధు ఎమ్మెస్సీ పాసై ఉద్యోగంలో చేరగానే అతనిష్టంమీదే ఎస్. ఎ పాసైన అలివేలుతో పెళ్ళయిపోయింది, కల్యాణికూడా పెళ్ళయి అత్తవారింటికి వెళ్ళిపోయింది రాజ్యలక్ష్మి మధు దగ్గరే ఉండేది అలివేలుకి విద్యావంతురాలైన అత్తగారంటే ఎంతో గౌరవం, చనువూ, ఎన్నో జన్మల పుణ్య ఫలంగా అలాంటి అత్తగారు లభించందని ఆమె అభిప్రాయం ఎస్ ఎ పాసైనా, 'అత్తయ్యా,' అత్తయ్యా' అంటూ చుట్టూ తిరుగుతూ తన్నేపన్నీ ముట్టుకోనివ్వని కోడలంటే రాజ్యలక్ష్మికి విపరీతమైన ప్రేమ మధు అలివేలు అన్యోన్యత చూసి ఆమె హృదయం తృప్తిగా నిశ్వసించేది అలివేలుకి రూప, బాబు పుట్టాక రాజ్యలక్ష్మి హాయిగా ఊపిరి పీల్చుకుంది ఏదో పెద్ద సునకార్యం సాధించినట్లుయిందామెకు ఒక మధు మారడు. ఏమైనా పెంపకంలో ఉంటుంది వంశపారంపర్యం అనుకోవడం బుద్ధి తక్కువ. రాజ్యలక్ష్మికి తనమీద అనే పెద్ద నమ్మకమేర్పడిపోయింది ఆ విశ్వాసం తోనే తీర్థయాత్రలకు బయల్దేరి, త్వరలో కళ్యాణిని చూచిపోదామని ఆగింది ఇప్పుడకస్మాత్తుగా తెల్సిన విషయం రాజ్యలక్ష్మి మనస్సు నల్లకర్లోల పంచేసింది ఏమైనా మర్నాడే బయల్దేరి వెళ్ళి మధు విషయం కనుక్కోవాలి. తనలాంటి ధైర్యవంతురాలు కాదు అలివేలు ఒట్టి బేల ఆమె జీవితాంతం కంట తడిపెట్టకుండా చూచే బాధ్యత తనది భర్తని మార్చలేకపోయినా కొడుకుని మార్చవచ్చని ఆమె అభిప్రాయం.

మర్నాడే బయల్దేరదామనుకున్న రాజ్యలక్ష్మి కళ్యాణి అత్తగారికి హఠాత్తుగా జబ్బు చేయడంతో అలాఅలా నెలాపదిహేను రోజులుండిపోవాల్సి వచ్చింది. ఈ మధ్యలో ధైర్యం చెబుతూ అలివేలుకు ఉత్తరాలు వ్రాసింది అయినా పిచ్చితల్లి ఎంత వ్యధననుభవిస్తోందో అని బాధపడేది.

రిక్షావాడికి డబ్బులిచ్చి పెట్టెతో ఇంట్లో అడుగు పెట్టింది రాజ్యలక్ష్మి ఇల్లంతా నిశ్శబ్దంగా ఉంది. రైలు బండికి వచ్చేది అలివేలుకి ముందుగానే ఉత్తరం వ్రాసినా ... ఆలోచిస్తూ ... వంటయింటివైపు అడుగులు వేయబోతుండగా ... గొంతులు ... వినిపించగా అడుగులు అటువైపు మార్చింది.

'అమ్మా! ఆకలేస్తోంది మామ్మా' అన్నం పెట్టనా ... గోడవైపు తిరిగి పడుకున్న అలివేలుని కుదుపుతూ అడుగుతున్నాడు. ... రూప కూడ 'అమ్మా అన్నం పెట్టవమ్మా' అంటోంది. రాజ్యలక్ష్మి 'అలివేలూ' అంటూ ముందుకు రాగానే 'నాన్నమ్మా!' అంటూ పిల్లలిద్దరూ కాళ్ళకు చుట్టేసుకున్నారు, 'చూడు నాన్నమ్మా అమ్మ నిద్రపోతోంది. అన్నం ఎత్తలా' అంటూ సిర్పోదు చేసాడు బాబు. చలిలోని చిక్కటి ... 'ఏమ్మా అలీ! వంట ... ఇంట్లో బాగాలేదా?' అంటూ వంటిమీద చేయివేసి గట్టు ... చెప్పుతూ షాకవున్నదానిలా చేతిని లాక్కుంది రాజ్యలక్ష్మి రెండు నిముషాలు రాయిలా నిలబడ్డ ఆమెకు అది అలివేలు ప్రాణంలేని కట్టె అని వ్యాప్తమే తెల్పింది. ఎన్నో సంవత్సరాలు నురేన్నో విధాల కష్టాల ననుభవించిన రాజ్యలక్ష్మి చలనం లేకుండా అలివేలువైపే చూస్తుండిపోయింది. అలివేలు గుప్పెట్లో కాగితాలు గాలికి రెపరెప లాడుతుంటే ... అందుకొని చదివింది ...

'అత్తయ్యా,

మీరువచ్చి ఈ దుర్గతిని చూస్తారనే నమ్మకంతో వ్రాస్తున్నాను ఏను చేస్తున్న ఈ పనికి మిమ్మల్ని క్షమాపణలడిగే అర్హత కూడ నాకులేదు మీరొచ్చేవరకు ఉండి మిమ్మల్ని చూడాలని ... ధైర్యం నాకుండటం. ఆయన ... పెళ్ళిచేసుకొని ... వెళ్లారు ఈ వ్యధ ... లేక అత్తయ్యా నాలాంటి ప్రేమ ఓ...

బాబుని పెంచగలరనే ఆశతో వదిలిపోతు న్నాను. ఆ పెంపకంలో రూపకళ్యాణిలా ఆదర్శగృహిణి కావాలి. నా చెల్లెలి ఒడిలో బాబు సద్గుణవంతుడు కావాలి. మీ పెంపకంలో నాకు విశ్వాసముంది అక్కయ్యా. వివాహానికి సద్గుణవతి కరువైనప్పుడు ఆయనలా కావడం కేవలం నా దురదృష్టం మాత్రమే.

తుది సమస్యలతో
అలివేలు'

'లేదు లేదు మధు, కళ్యాణి నా బిడ్డలు కారు. వాళ్ళు నీలిమ బిడ్డలని ఎవరికి తెలుస్తుంది? అలి! నీకెలా తెలుస్తుంది?' రాజ్యలక్ష్మి గుండెలవిసిపోయేలా ఏడ్చింది. అన్నివిధాలా భగవంతుడు తన కన్యాయం చేసాడు. తనేవిధంగా సుఖపడింది? ప్రాణం లేని అలివేలు ముఖంలో చనిపోతున్నానన్న బెంగకంటె ఏదో మహాత్కార్యం చేస్తున్నానన్న ధీమా కనబడింది. అదేస్థానంలో చనిపోయేటప్పుడు నీలిమ ముఖం గుర్తుకు వచ్చింది రాజ్యలక్ష్మికి.

పాతికేళ్ళ క్రితం ఆరోజు అర్ధరాత్రి బాధలతో నిద్రపట్టని రాజ్యలక్ష్మికి ఆత్రుతతో పరుగెత్తుకు వచ్చిన ప్రభాకరం ఆశ్చర్యాన్ని కలుగజేశాడు. 'రాజీ నీలిమ ప్రసవవేదనతో బాధపడుతోంది ఒక్కసారి ప్లీజ్ ఒక్కసారి రా. ఆడవాళ్ళు ఎవరూ లేక నాకేం తోచడంలేదు.' దైన్యత, వేదన మూర్తీభవించిన ప్రభాకరాన్ని చూడగానే రాజ్యలక్ష్మి గుండెల్ని ఎవరో బలంగా నొక్కినట్లైంది. ఎలాంటివాడైనా ప్రభాకరాన్ని ప్రాణానికి ప్రాణంగా ప్రేమించింది. సవతి ప్రసవవేదన పడుతోందని కట్టుకున్న భార్యను సహాయానికి పిలుస్తున్న భర్త. భగవాన్! ఇలాంటి దుర్భర స్థితి ఏ ఆడవాళ్ళకుకూడ వద్దు అని మనస్సులోనే అనుకుంది. మాట్లాడకుండా భర్తననుసరించింది. వెళ్ళేసరికి నీలిమ ఆడపిల్లని ప్రసవించి చావు బ్రతుకుల్లో ఉంది. రెండేళ్ళ పిల్లవాడు బయట అరుగుమీద పడుకుని నిద్రపోతూంటే భుజంమీద వేసుకొని ప్రభాకరం లోపలకిచ్చాడు. అతి ప్రయాసమీద కనులు విప్పిన నీలిమకు ప్రభాకరం, రాజ్యలక్ష్మి కనిపించారు. అలసటవల్ల, బాధ వల్ల నలిగిన నీలిమ కన్నులు నీలికలువలలా ఉన్నాయి. 'అక్కయ్యా!' ప్రేమాప్యాయతలతో ఆర్ద్రంగాఉన్న నీలిమ పిలుపుకి రాజ్యలక్ష్మి కట్టుబడిపోయింది.

'నిన్ను క్షమార్పణకూడ కోరలేనక్కయ్యా! నీ జీవితం ..నాశనం చేసాను. పచ్చని నీ సంసారంలో చిచ్చులా ప్రవేశించాను'

'ఛ అవన్నీ ఇపుడెందుకు నీవు విశ్రాంతి తీసికో నీలిమా!' మృదువుగా అంది రాజ్యలక్ష్మి

'కాదు అక్కయ్యా! పోయేటప్పుడైనా తప్పు ఒప్పుకుంటే తృప్తిగా ఉంటుంది అక్కయ్యా నా కోరిక తీరుస్తావా?' ఆశగా చూస్తూ అంది రాజ్యలక్ష్మి ఆర్ద్రంగా అంది

'ఎలాంటిదైనా తప్పక తీరుస్తాను నీలిమా!'

నీలిమ కళ్ళల్లో కాంతి వచ్చింది ఆయాసపడుతూనే స్పష్టంగా అంది. 'అవునక్కయ్యా! నాకు తెలుసు ... నీవు తప్పక తీరుస్తావ్. నీవంటి అనురాగమయినన్యాయం చేసినందుకే! .. అందుకే ఇంత త్వరలో పోతున్నానక్కయ్యా! ఏమండీ! బాబుచేయి ఇలా ఇవ్వండి' ప్రభాకరం అందించాడు

'అక్కయ్యా ఈ పసివాడికి పాపకి ఇక నీవే తల్లివి నా పిల్లలైనా నీవే బాగా చూస్తావని.. నాకు తెలుసు నీ మనస్సు అమృత భాండమే కాని . కాని . అక్కయ్యా! ఎలాంటి సమయంలోకూడ వీళ్ళకు తమ తల్లి నీతి నియమం లేనిదని ఒక త్యాగమూర్తి సౌభాగ్యాన్ని దోచుకున్న నీచురాలని తెలియకూడదు ఈ రాజ్యలక్ష్మి లాగ సీతలా ఆదర్శ గృహిణిగా ..సీతా పవిత్రమూర్తిలా కావాలి అక్కయ్యా ఈ సంగతులు ఈ పిల్లలకు తెలియకూడదు. ఇదే నా కోరిక' రాజ్యలక్ష్మి చేతిలో చేయి వేసి తృప్తిగా కళ్ళుమూసింది నీలిమ. ఆనాటి పసివాళ్ళయిన మధు, కళ్యాణిలను తన బహిఃప్రాణంగా పెంచింది. రాజ్యలక్ష్మి వాళ్ళ కన్నతల్లి కాదని ఎవరికీ ఏనాటికీ తెలియదు నీలిమ కోరిక ననుసరించి కళ్యాణి ఉత్తమ ఇల్లాలైంది మరి ప్రభాకరం కోరిక మధుని తన పెంపకంలో ఉంచి దిద్దాననుకుంది రాజ్యలక్ష్మి కాని వంశ పారంపర్యంగా వచ్చేదాన్ని ఆపు శాధ్యమా? లేదు తన చేతిలో ఏంలేదు. నీలిమ అలాంటి మాతృత్వమైనా రుచి చూసి ... అను దానికే వీలులేదు అయినా గుండెరాయి చేసికొని బ్రతికింది అలివేలు తన మీద నమ్మకంతో తన ప్రాణం తను రాసుకుంది. ఇంకా తనెవరి కోసం బ్రతకాలి? నీలిమ, ప్రభాకరం, మధు కళ్యాణి అలివేలు రూప బాబు ఎవరు నీళ్ళంటా? వీళ్ళందరి భోగ్యాలు తర్వాత ఎవరైనా తను బ్రతికేది? అన్ని కోర్కెలూ, అనుభూతులకూ దూరమై జీవచ్ఛవంలా తనెందుకు బతకాలి?

'ఎందుకు బామ్మా ఏడుస్తున్నావ్? అమ్మ ఏదో మాట్లాడ్తోందా?' తన మెడ చుట్టూ చేతులు వేలాడేసిన బాబుని, రూపని కౌగలించుకుని ఏడ్చుదుమంది రాజ్యలక్ష్మి ●

